
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 297 | గురువారం 21 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# విద్యతోనే మంచి భవిష్యత్తు

## దివ్యాంగ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందచేత

## వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కృషి ప్రశంసనీయం: మంత్రి ఫరూక్



**(అంకుశం,అమరావతి, ఆగస్టు 21):**

90 శాతం అంగవైకల్యం ఉన్న దివ్యాంగ 10 వ తరగతి విద్యార్థి సుహైల్ తన ఉన్నత విద్యను కొనసాగించేందుకు ల్యాప్ టాప్ సహాయం చేయాలని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను కోరారు. తన పరిస్థితి ని చూసి చలించిన అబ్దుల్ అజీజ్ సదరు విద్యార్థి కి వక్ఫ్ బోర్డ్ ద్వారా ల్యాప్ టాప్ అందించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మైనారిటీ శాఖ మంత్రి ఫరూఖ్ ను ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా విద్యార్థికి ల్యాప్ - మిగతా2లో

## గ్రామ సచివాలయాల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా

# పోస్టుల భర్తీ

- విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా వంద ఎకరాలు
- అమరావతి నిర్మాణ పనులకు రూ.904.00 కోట్లకు ఆమోదం
- మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2,778 పోస్టులను డిప్యుటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంతో భర్తీ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గురువారం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం, 2006 (%చీ%అఔఆ చట్టం) రద్దు చేసే నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు చట్టం, 2016, ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2014, ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ చట్టం, 1920 %-% ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలు చట్టం, 1965లకు కొన్ని సవరణలు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదం వలన - మిగతా3లో

# ఉధృతంగా గోదావరి, కృష్ణా



- భద్రాచలం వద్ద ప్రస్తుతం 52 అడుగుల నీటిమట్టం
- పోలవరం వద్ద 12.76 మీటర్లు
- ధవళేశ్వరం వద్ద ఇన్-అవుట్ ఫ్లో 11.19 లక్షల క్యూసెక్కులు

**(అంకుశం,అమరావతి, ఆగస్టు 21):** గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అదేవిధంగా కృష్ణా వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 5.40 ఔట్ ఫ్లో 5.19 లక్షల క్యూసెక్కులు. నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.32లక్షల క్యూసెక్కులు. పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 4.23 ఔట్ ఫ్లో 4.19 లక్షల క్యూసెక్కులు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 5.14 లక్షల క్యూసెక్కులు. వాగులు, వంకలు పొంగిపోర్లుతాయి జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## 65 లక్షల మంది మహిళల

# ఉచిత ప్రయాణం

- లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులిచ్చేందుకు యోచిస్తున్నాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- స్త్రీశక్తి పథకం సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి**

స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన ఆరు రోజుల్లోనే రాష్ట్రంలో 65 లక్షల మందికిపైగా మహిళలు ఉచిత బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు యోచిస్తున్నామని పేర్కొన్నారు. సూపర్-6లో - మిగతా3లో



**మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..**

# తెలుగు బిడ్డకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలి





**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 21**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజకీయాలకు సంబంధం లేని న్యాయకొవిధుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఇండియా కూటమి రాజ్యంగాన్ని సంరక్షించే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టారని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తెలంగాణ గడ్డ మీద స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ప్రారంభించారని, ఆ తెలుగు గడ్డ నుండి దేశ ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాల్సిన బాధ్యత చంద్రబాబుకి ఉందని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. గతంలో కూడ తెలుగు బిడ్డ వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు పార్టీలకు అతీతంగా సహకరించారని, స్వర్గీయ ఎన్టీఆర్ కూడ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రధాని అభ్యర్థిగా పీవీ నరసింహారావు నంద్యాల నుండి ఉప ఎన్నికలలో పోటీ చేసినప్పుడు ఆయనకి గౌరవం ఇచ్చి తెలుగు వాడు దేశ ప్రధాని అవుతున్నాడని టీడీపీ నుండి అభ్యర్థిని పోటీ పెట్టలేదని మళ్లీ ఇప్పుడు తెలుగు వాడు అత్యునత స్థాయిలో కూర్చునే అవకాశం వచ్చిందని తెలుగు జాతి కోసం నేను నిలబడతాను అని పదే పదే మీరు చెబుతూ ఉంటారు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గెలుపుకి బాధ్యత వహించాలని ఆయన గెలుపు తెలుగు జాతికి, దేశానికి చాలా అవసరమని ప్రియాంక విజ్ఞప్తి చేసారు.

# భీమవరం బుల్స్ సూపర్ విక్టరీ






- విజయవాడ సన్ షైనర్స్ పై భీమవరం బుల్స్ అద్భుత విజయం
- ఎలిమినేటర్ మ్యాచ్ లో విజయం సాధించిన భీమవరం బుల్స్
- హేమంత్ రెడ్డి ధీరజ్ కుమార్ అద్భుత బ్యాటింగ్ ప్రతిభ
- బహుమతులు ప్రధానం చేసిన ప్రశాంత్ ఆస్కార్ వినోద్ కుమార్ గీతారెడ్డి దేవాన్ష్ శర్మ
- రేపు సెమీఫైనల్ పోటీలు





# వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వరద తాజా పరిస్థితిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...





**అంకుశం న్యూస్ ఏలూరు ఆగస్టు 21:** వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం వేలేరుపాడు తహశీల్దారు కార్యాలయం సమావేశ మందిరంలో వరద తాజా పరిస్థితి, సహాయ పునరావాస కార్యక్రమాలుపై రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, పిషరీష్, ఐసిడియస్,తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షించారు. పునరావాస కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు,త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు నెలలో పురుడు పోసుకునే గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ,సిహెచ్సి లకు తరలించాలని, ఒక కేసు కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. ముప్పు ప్రాంతాల్లో పిల్లలకు పాలు ఇబ్బందులు లేకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా అండగా ఉండాలన్నారు.ఈ సమయంలో లైఫ్ జాకెట్ట్సు, తగిన జాగ్రత్తలతో అధికారులు, సిబ్బంది పర్యటించాలన్నారు. విద్యుత్తు సరఫరాకు సంబంధించి నీట మునిగిన విద్యుత్తు పరిధిలో 31 నివాసిత ప్రాంతాలకు విద్యుత్తును తాత్కాలికంగా నిలుపుదల చెయ్యగా, రేపాక గుమ్ము, తోటకూర గుమ్ము,రుద్రమకోటకు విద్యుత్తు సరఫరా పున:ర్ధించామని విద్యుత్తు శాఖ అధికారులు జిల్లా కలెక్టరుకు తెలిపారు.విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా వేలేరుపాడు 6,కుక్కునూరులో 3 జనరేటర్లును సిద్ధం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వరద ముప్పు తగ్గేవరకు పునరావాస కేంద్రాలలో భోజన సదుపాయం, పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎద్దువాగు, పెద్దవాగు వరద పరిస్థితిపై సమీక్షించారు.

ఇప్పటికే జిల్లా కలెక్టరేటులో 1800 233 1077 మరియు 94910 41419 మరియు వేలేరుపాడులో 8328696546 మరియు కుక్కునూరు 8096274662 తో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, సమస్యను కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, ఫిషరీస్ డిడి బి.నరసయ్య, జిల్లా నైపుణ్య అధికారి యన్.జితేంద్ర, విద్యుత్తు శాఖ యస్ఇ పి.సాల్మన్ రాజు, డిఇ ఫీర్ అహ్మద్ ఖాన్, సర్వే ఎడి అన్సారీ, తహశీల్దార్లు స్టీవెన్ జోజి, చలపతిరావు,ఎస్సై నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపు ప్రకాష్ రెడ్డి





- మీరు కమీషన్ల కోసం బెదిరించారు.. మేము నిర్మాణం చేసి చూపించాం
- గొరిదిండ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రూ.3.50 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం
- 4గ్రామాల ప్రజలకు, రైతులకు తీరనున్న విద్యుత్ కష్టాలు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 21:** రాప్తాడు నియోజకవర్గం లో శాసనసభ్యునిగా ఉంటూ ఐదు సంవత్సరాలు పాటుసొంత గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపు ప్రకాష్ రెడ్డి అని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, విద్యుత్ శాఖ అధికారులు, నాలుగు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించారు. సబ్ స్టేషన్ లో శిలాఫలాకాన్ని ఆవిష్కరించి అధికారులతో కలసి ట్రాన్స్ ఫార్మర్స్ పరిశీలించారు. స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలోనే ఇక్కడ సబ్ స్టేషన్ మంజూరైతే.. తోపు సోదరుల దౌర్జన్యాలు, ముడుపులు, అరాచకాలతో నిర్మాణం జరగకుండా ఆపారన్నారు. గడవులోగా నిర్మాణం చేపట్టకపోవడం వలన సబ్ స్టేషన్ రద్దు చేయాలని నిర్ణయించారన్నారు. కానీ ఒక్కసారి రద్దైతే మళ్లీ మంజూరు చేయించడానికి సమయం పడుతుందని.. ప్రకాష్ రెడ్డి స్వగ్రామం తోపుదుర్తి, గొరిదిండ్లలో సబ్ స్టేషన్ల నిర్మాణం కొనసాగించేలా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కోరామన్నారు. ఆయన అడిగిన వెంటనే గొరిదిండ్ల తోపుదుర్తితో పాటు ముత్తవకుంట్ల, రాప్తాడులో సబ్ స్టేషన్లు మంజూరు చేశారన్నారు. వీటి నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే వాటిని ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంకనూ ప్రసన్నయపల్లి, ఆలమూరు, మన్నీల, సోమలదొడ్డి, దాదులూరు, మద్దలచెరువు న్యామద్దల, ప్యాధిండి గ్రామాలలో కొత్త సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు కొబ్బరి కాయలు కొట్టడం, నాపై విమర్శలు చేయడం తప్ప ప్రకాష్ రెడ్డి చేసిందేమి లేదన్నారు. ఈ రోజు నా గ్రామంతో పాటు నీ గ్రామంలో కూడా సబ్ స్టేషన్ నిర్మించామన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకునే ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రస్తుతం గొరిదిండ్ల సబ్ స్టేషన్ నిర్మాణం వలన వేల కుటుంబాలకి మేలు చేకూరుతుందన్నారు. గొరిదిండ్ల, డి.కె. తాండా, ముట్టాల, పాపంపల్లి మొదలైన గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. కొండపల్లి గ్రామానికి కూడా విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఒ?క్క ఆత్మకూరు మండలంలోనే 4వందలకు పైగా ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్టు చెప్పారు. వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా, పార్టీలు చూడకుండా అడిగిన ప్రతి ఒ?క్కరికీ ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తున్నట్టు తెలిపారు. అయితే రైతులు, గృహ వినియోగదారులు పీఎం సూర్యఘర్ పథకం కింది సోలార్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందు కోసం సబ్సిడీ కూడా అందజేస్తున్నట్టు చెప్పారు. దీనిని వినియోగించుకుంటే అసలు విద్యుత్ సమస్యే ఉండదన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అందుకే తాము ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు....

# అక్రమ వడ్డీ వ్యాపారస్తుడు సాకే రాజశేఖర్ అరెస్ట్.

- బెదిరించడం, దాడులు చేయడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం సాకే రాజశేఖర్ అలవాటు.
- సాకే రాజశేఖర్ పై ధర్మవరం, పెనుకొండ ప్రాంతాలలో పలు మర్డర్, వడ్డీ వ్యాపారుల దాడులు కేసులు ఇదివరకే నమోదు కావడం..
- డీఎస్పీ హేమంత్ కుమార్ వెల్లడి.

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 21:** పట్టణములోని అధిక వడ్డీ, అక్రమ వడ్డీ వ్యాపారం, ఇన్హాత్మక కేసుల్లో ప్రధాన నిందితుడైన సాకే రాజశేఖర్ను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి హేమంత్ కుమార్ కేసు వివరాలను తెలియజేశా రు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ ధర్మవరము పరిసర ప్రాంతాల్లో అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ, వడ్డీ చెల్లించని వారిని తన గుంపుతో కలిసి బెదిరించడం, దాడులు చేయించడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం వంటి హింసాత్మక కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. సాకే రాజశేఖర్ను పట్టణంలోని రైల్వే స్టేషన్ కొత్తపేట ఆర్చ్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు రాజశేఖర్ పట్టణంలోని ఎల్సికేపురం లో వడ్డీ వ్యాపారం చేసేవారని తెలిపారు.జూలై 23వ తేదీ పట్టణంలోని శాంతినగర్ లోని దేవరశెట్టి భారతి ఇంటిపై నిందితుడు సాకే రాజశేఖర్ తన సహచరులతో కలిసి దాడి చేసి బాధిత కుటుంబాన్ని తీవ్రంగా బెదిరించి రూ.7,000 బలవంతంగా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. సాకే రాజశేఖర్ అరెస్టు చేయడంతో పాటు అతని యొక్క ఆస్తుల వివరాలతో కూడిన వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సిల్వర్ కలర్ మొబైల్ ఫోన్ తో పాటు భూ సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రం అనగా ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు కోటి రూపాయలు, రెండు ప్రామిసరీ నోట్లు అనగా మొత్తం 10 లక్షల రూపాయలు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా నిందితుడు సాకే రాజశేఖర్ పై ఇప్పటికే పలు మర్డర్ కేసులతో పాటు వడ్డీ వ్యాపార దాడుల కేసులు, క్రిమినల్ కేసులు (ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాలు) కూడా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నిందితుడు సాకే రాజశేఖర్ పై రౌడీ షీట్ నెంబర్ 731 - ఏ కేసు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇదివరకే కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. అక్రమ వడ్డీ వ్యాపారం, దాడులు, బెదిరింపులు, హింసాత్మక ఘటనలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీషీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని, అంతేకాకుండా పీడీ యాక్ట్ జిల్లా బహిష్కరణ కూడా చట్టపరంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ తరహాలో అక్రమ వడ్డీ వ్యాపారము, వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్న ఎవరైనా బాధితులు భయపడకుండా నిరభ్యంతరంగా



ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీసులకు సమాచారం తోపాటు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి పేరును గోప్యంగా ఉంచుతూ, పూర్తి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం ఉన్నారని తెలిపారు. భయపడకుండా సంకోచించకుండా సహాయమును కోరాలని బాధితులకు డిఎస్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## గదిలో మరిచిపోయిన వస్తువులు తిరిగి భక్తుడికి అప్పగింత

**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్ట్ 21:** తిరుమలలోని కృష్ణ సదన్ విశ్రాంతి గృహంలో ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీ కల్లూరి వెంకట సుబ్బారావు అనే భక్తుడు గురువారం గదిలో మరిచిపోయిన పర్సు, రూ.1.10 లక్షలు విలువైన 12 గ్రాముల బంగారు బ్రాస్ లెట్, చేతి గడియారాన్ని టీటీడీ సిబ్బంది తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా కృష్ణ సదన్ లో అటెండర్ గా పని చేస్తున్న మహిధర్ రెడ్డికి సదరు భక్తుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి విచారణ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణా జలాలకు గంగ పూజ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,నియోజవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఆగస్టు:21:** రాయలసీమ ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చిన అభినవ శ్రీకృష్ణదేవరాయలు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.

పుట్టపర్తి మండలం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలకు గురువారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా గంగ పూజ కార్యక్రమం నిర్వహించారు. హంద్రీనీవా కాలువలో పారుతున్న కృష్ణా జలాలకు వేద పండితులు మంత్రోచ్చరణాల మధ్య గంగకు పసుపు, కుంకుమ , సారే సమర్పించి పుష్పాభిషేకం చేశారు.అక్కడే పారుతున్న కృష్ణాజిల్లాలను తలపై గంగ నీళ్లు చల్లుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని కొనియాడారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మాస పుత్రిక అన్నారు. . ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ప్రతి ఎకరాకు నీళ్లు అందించే బాధ్యత తీసుకుంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జిల్లా ఎస్ ఈ రాజా స్వరూప్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర శెట్టి, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్ , టిడిపి నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు , పార్టీ జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ అనుసరణీయుడు



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 21:** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారికీ అనుసరణీయుడని రాప్తాడు సీఐ శ్రీహర్ష అన్నారు. మరూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. ముఖ్య అతిథులుగా మరూరు సింగల్ విండో ప్రెసిడెంట్ గోనుగుంట్ల గోపాల్, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్లన్న, టీడీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచెర్ల ముత్యాలు, ఎంఆర్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి సుదర్శన్ హాజరయ్యారు. సీఐ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ అంటరానితనానికి గురై ఎంతో కష్టపడి చదివి రాజ్యాంగం రాసి దేశంలో అన్ని వర్గాలకు సమానంగా హక్కులు కల్పించిన మహనీయుడన్నారు. బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించి చట్టం రూపొందించి ఓటు హక్కు కల్పించి మహిళలందరి సమన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో బొమ్మోళ్ల నారాయణ స్వామి, రాప్తాడు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంజి నరేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, డీలర్ నాగరాజు, ఎస్సీ సెల్ రాప్తాడు నియోజవర్గం అధ్యక్షుడు సాకే నరసింహులు, ఎంఆర్పీఎస్ సూరి, టిడిపి నాయకులు సూరి, వీరనారప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ కదిరప్ప, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం ఆన్లైన్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు పొందండి

- జిల్లాలో గణేష్ ఉత్సవాలు సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 21:**అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో గణేష్ భక్తులుజిల్లాలో వినాయక ఉత్సవాల అనుమతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా ganeshutsav.net అనే వెబ్సైట్ను ప్రారంభించిందని... సదరు వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. ఈ అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించే కమిటీ నిర్వాహకులు ganeshutsav.net వెబ్సైట్ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మంటప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే QR కోడ్తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (NOC) జారీ చేస్తారన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు.

# గణేష్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

- అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలకు తావు లేకుండా నిర్వహించుకోండి
- ప్రశాంతంగా గణేష్ వేడుకలు నిర్వహించుకోండి
- వినాయక చవితి పండుగ మొదలు నిమజ్జనం వరకు ప్రజలు పోలీసులతో సహకరించాలని జిల్లా ఎస్పీ జగదీష్ పిలుపు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 21:** అనంతపురం జిల్లాలో గణేష్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని పగడ్బందీగా ప్రణాళికలతో ముందుకు పోతామని జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గణేష్ వేడుకలు నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గణేష్ ఉత్సవ సమితిలో చొరవ చూపాలని ఎక్కడ వివాదాలు తావు ఇవ్వకుండా జరుపుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు జిల్లాలో వినాయక ఉత్సవాల అనుమతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన ganeshutsav.net అనే వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలి. అనుమతి పత్రంలో సూచించిన నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మంటపం ఏర్పాటు చేస్తే, స్థల యజమాని నుండి రాతపూర్వక అనుమతి తప్పనిసరి. మంటపం ఏర్పాటు చేసే ప్రదేశానికి సంబంధించిన అనుమతి పత్రాల ప్రతులు మంటపంలో అందుబాటులో ఉంచాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు

**పర్యావరణ పరిరక్షణ కోసం ఇలా చేయండి :**

పర్యావరణ కాలుష్యం జరగకుండా మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (PoP) విగ్రహాలను వాడరాదు. మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్సవాలు ముగిసిన తరువాత విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం గుర్తించిన నిమజ్జన ఘాట్లను మాత్రమే ఉపయోగించాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

**ప్రతీ మంటపం వద్ద ఇలా భద్రతా చర్యలు :**

ప్రతి మంటపం వద్ద CC కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ఉత్సవాల సమయంలో ప్రతి మంటపంలో కనీసం 5 నుండి 10 మంది వాలంటీర్లు విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేయాలి. ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు.

**శాంతి సామరస్య వాతావరణమే లక్ష్యంగా వేడుకలు**

పోలీస్ శాఖ సూచించిన మార్గదర్శకాలను గౌరవంగా పాటించాలి. ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలి.ఇతర మతస్థుల భావాలను దెబ్బతీయకుండా సోదరభావంతో, పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలి. శాంతి భద్రతను కాపాడటానికి పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు ఉత్సవ కమిటీ నిర్వాహకుల బాధ్యత %ం% పోలీసులతో సమన్వయం ఎటువంటి అపశృతి, వివాదం, చట్టవిరుద్ధ కార్యకలాపం జరిగినా దానికి పూర్తిగా ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. ప్రతి మంటప నిర్వాహకులు పోలీసు శాఖతో నిరంతర సమన్వయం కొనసాగించాలి. విగ్రహం నిమజ్జనం చేసే సమయం, రూట్, నిమజ్జనం చేసే ప్రదేశం




తప్పనిసరిగా పోలీసు వారికి తెలియజేయాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు


**ఇవి చేయకండి (DON,Ts):**

శబ్ద కాలుష్యం & ఇబ్బందులు అధిక శబ్దం కలిగించే DJ సౌండ్ సిస్టమ్స్, డ్రమ్స్, మైక్‌లు వాడరాదు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధం. మంటపాల దగ్గర రాత్రివేళల్లో లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదు. రోడ్లను ఆక్రమించి మంటపాలు ఏర్పాటు చేయరాదు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఊరేగింపులు నిర్వహించరాదు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలి. అని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు

# వాల్మీకి బోయ కమ్యూనిటీకి గుర్తింపు ప్రతిపాదనకు ఓ.ఆర్.జి.ఐ మద్దతు ఇవ్వలేదు

- కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి దుర్గాదాస్ ఉయికె వెల్లడి
- పి.ఎమ్-జి.యు.జి.ఎ పథకం పురోగతి పై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ

**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 21:** ప్రధాన్ మంత్రి జనజాతీయ గ్రామ అభియాన్ (PM-JUGA) కింద గ్రామాల సంఖ్యను పెంచే ప్రణాళికలు ప్రస్తుతం లేవు. వాల్మీకి బోయ కమ్యూనిటీకి షెడ్యూల్డ్ ట్రైబ్ హోదా కల్పించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. 2017లో TCR&TI చేసిన అధ్యయనం ప్రకారం ఈ కమ్యూనిటీకి చెందినవారి అంచనా సంఖ్య 25,80,000 గా వుంది. వీరందరికి గుర్తింపు లభిస్తే ఈ కమ్యూనిటీ ప్రధాన్ మంత్రి జనజాతీయ గ్రామ అభియాన్ (PM-JUGA) కింద లబ్ధి పొందుతుంది. అయితే భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం (ORGI) ఈ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వలేదని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి దుర్గాదాస్ ఉయికె వెల్లడించారు. పార్ల మెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ జి.లక్ష్మీనారాయణ కలిసి పి.ఎమ్-జి.యు.జి.ఎ పథకం పురోగతి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. వీరికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి దుర్గాదాస్ ఉయికె లిఖిత పూర్వకంగా బదులు ఇవ్వటం జరిగింది. గ్రామాల సంఖ్య పెంచే ప్రణాళికలు లేవని గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. "ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" కింద ఇప్పటికే 63,643 గ్రామాలు ఎంపికైయ్యాయని, ఎంపికయ్యాయని , ఈ పథకం 2024-25 నుండి 2028-29 వరకు ఐదు సంవత్సరాల పాటు కొనసాగుతుందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి దుర్గాదాస్ ఉయికె పేర్కొన్నారు.. 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత



ప్రాంతాల్లోని 549 జిల్లాలు, 2,911 బ్లాక్స్ కింద ఈ కార్యక్రమం అమలు చేయబడుతోందని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 21:** అనంతపురం జిల్లా రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో ఈనెల 24వ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎస్సీ సెల్ రాప్తాడు మండల కన్వీనర్ పాలచెర్ల ముత్యాలప్ప పిలుపునిచ్చారు. భారతదేశానికి దిశాదశ, చీకటిలో ఉన్న జీవితాలకు వెలుగు నింపిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్. మండల ఇంచార్జి ధర్మవరపు మురళి హాజరవుతారన్నారు. ఈకార్యక్రమానికి ప్రజాసంఘాలు, నాయకులు, అంబేద్కర్ వాదులు యువకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.


## స్త్రీశక్తిపథకం సంబంధించి బహిరంగ సభ ఏర్పాట్లు పై ఎమ్మెల్యే నల్లమిల్లి సమీక్ష



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 21:** అనపర్తి శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఆగస్టు 25వ తేదీన అనపర్తిలో నిర్వహించబోయే "స్త్రీ - శక్తి" పథకం సంబంధించి బహిరంగ సభ ఏర్పాట్లు గురించి నాలుగు మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, అనపర్తి నియోజకవర్గం తెలుగు మహిళలు, ముఖ్య నాయకులతో సమావేశమై చర్చిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాల శ్రీరామ్ చొరవ

- ప్రజలందించిన అర్జీలను సచివాలయాలకు తీసుకెళ్లిన శ్రీరామ్
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న శ్రీరామ్





**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 21:** శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందేమీసమస్యమా బాధ్యత కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సచివాలయాల బాట పట్టారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వినూత్నంగా శ్రీరామ్ మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఇప్పుడు శ్రీరామ్ సచివాలయాల బాటపట్టారు. ధర్మవరం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని పార్థసారధినగర్2, 30వ వార్డ్ పరిధిలోని దుర్గానగర్ సచివాలయాల వద్దకు స్వయంగా పరిటాల శ్రీరామ్ వెళ్లి అర్జీలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కూడా భాగస్వామ్యం అయ్యారు. ముందు ప్రతి అర్జీని సచివాలయం సిబ్బందితో చర్చించి.. ఇది ఎందుకు పరిష్కారం కాలేదన్నది ఆరా తీశారు. మీ పరిధిలో చేయదగిన వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది అన్ని అర్జీలు తీసుకుని.. సమస్య పరిష్కారానికి చేయాల్సిన ప్రక్రియను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామన్నారు. సచివాలయ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. జిల్లా స్థాయిలో చేయాల్సిన వాటిని అక్కడికి కూడా తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన వాటి గురించి కూడా ఉన్నతాధికారులకు, మంత్రులకు తెలియజేస్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకుడు బాధ్యత తీసుకుంటారన్నారు. మరోవైపు దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఆందోళన వదన్నారు. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పింఛన్లు పునరుద్ధరిస్తారన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అనర్హులకు ఇంటి స్థలాలు, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. వీటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో అర్హులకు ఎక్కడా అన్యాయం జరగనివ్వమన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా హౌస్ మ్యాపింగ్ సమస్య అధికంగా ఉందని.. దీనిపై కూడా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు....

## స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన గురుకుల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 21:** అనపర్తి శాసనసభ్యులు వారి కార్యాలయంలో లక్ష్మినరసాపురం గురుకుల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే విజయవాడలో ఆగష్టు 15వ తేదీన జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగిన "ID - Parade " లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సంబంధించి ఈ కంటింజెంట్ విభాగంలో పాల్గొన్న అనపర్తి మండలంలోని లక్ష్మినరసాపురం గురుకుల పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు D.ఆదిత్య, G.ప్రతీప్,P.విజయ్, Dప్రిన్స్,రిషి, D.నిఖిల్, కుమార్, T.అఖిల్,CH.అభినేష్,B.అభిషేక్ మనోహర్ లను, శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని, కళాశాల ప్రిన్సిపాల్ ని అనపర్తి నియోజక వర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు.

## మాజీ మంత్రి కురసాల ను పరామర్శించిన మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 21:** పితృవియోగంతో బాధపడుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి కాకినాడ లోని ఆయన స్వగృహంలో బుధవారం కలిసి పరామర్శించారు.ఆయన తండ్రి కురసాల సత్యనారాయణ మృతి పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.అనంతరం కురసాల సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాణి వెంట కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్, వైస్సార్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**కనిగిరి ఆగస్టు 21 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ 42 రోజుల సమ్మె పోరాటం చేసి న గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం యాపుల భారం పెంచిందని, ఎఫ్ ఆర్ ఎస్ లను రద్దు చేయాలని పోరా ట లు చేస్తున్న పట్టించుకోవడంలేదని వెంటనే రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి కనీస వేతనం పెంచాలని గ్రాడివిటీ అమలు చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఫైవ్ జి ఫోన్స్ ను అందజేయాలని, 62 సంవత్సరాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ను అందజేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు పెంచాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ సెంటర్ మార్చాలని,పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పామూరు తాసిల్దార్ వాసుదేవరావు కు అందజేశారు పై సమస్యల పరిష్కారం కోసం పై అధికారులకు నివేదిస్తానని వాసుదేవరావు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యం లక్ష్మి, పార్వతి ,రమీజా, అమల, రజియా ,వాణి ,రామ సుబ్బులు అనిత, వై వి నారాయణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేయడం హేయం




**.పోరుమామిళ్ల, ఆగస్ట్ 21( అంకుశం పత్రిక):** ఫారెస్ట్ సిబ్బందిపై శ్రీశైలం ఎంఎల్ఏ భౌతికంగా దాడిచేయడం దుర్మార్గం, హేయం అని పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది గురువారం తమ కార్యాలయం ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర అటవీశాఖ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు ఆదేశాల మేరకు కడప జిల్లా ఫారెస్ట్ అసోసియేషన్ ప్రొద్దుటూరు యూనిట్ ఉపాధ్యక్షులు కరుణాకర్, కార్యదర్శి రమణ మాట్లాడుతూ...ఈ నెల 19 రాత్రి శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ వద్ద మాఅటవీ సిబ్బందిపై దాడిచేసిన శ్రీ శైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి అతని అనుచరులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు ఈ విధంగా ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసి సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలను కుంటున్నారో అర్థం కావడంలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.